క్లుప్తంగా

నేడు కాంగ్రెస్ మండల స్థాయి సమావేశం

రఘునాథపల్లి: మండలంలోని నిడిగొండ శివారులోని సత్యసాయి కన్వెన్షన్‌లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య సమక్షంలో బుధవారం మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర అధ్యక్షతన నిర్వహించే సమావేశంలో బీఆర్ఎస్ నుంచి భారీ స్థాయిలో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు తెలిపారు. మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన కోరారు.

నేడు బీజేపీ బూత్ కమిటీల..

కొడకండ్ల: మండలకేంద్రంలోని మార్కండేయ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం ఉదయం 10 గంటలకు బీజేపీ బూత్ కమిటీల సమావేశం నిర్వహించనున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు పులిగిల్ల ఉపేందర్ మంగళవారం తెలిపారు. కొడకండ్ల, పాలకుర్తి, దేవరుప్పుల మండలాలకు సంబంధించిన బూత్ కమిటీల సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ పాల్గొంటారని, బూత్ కమిటీల అధ్యక్షులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

'పల్లా'ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



స్టేషన్‌ఘన్‌పూర్: కోమటిగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గూడెల్లి అశోక్, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయిని కుమార్ తదితరులు పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్‌గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం వేలేరు మండలం షోడషపల్లిలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంత పెద్ద నేతలు పార్టీలు మారినా తాము బీఆర్ఎస్‌ను వీడేది లేదని, తామంతా పార్టీ వెంటే ఉంటామన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుతూ బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కాగా, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తాను అందుబాటులో ఉంటానని భరోసా ఇస్తూ అందరూ ఐక్యంగా బీఆర్ఎస్ గెలుపునకు పనిచేయాలని పల్లా సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ చల్లా చందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ బోయిని ఆంజనేయులు, నాయకులు లక్ష్మీనర్సింహ, పరుశరాములు, మల్లేష్, నర్సింహులు, రాములు పాల్గొన్నారు.

యశస్వినిరెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



కొడకండ్ల: పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డిని మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో నాయకులు కలిశారు. ఉగాది శుభాకాంక్షలు తెలిపి పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన తీరుపై సమీక్షించారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్‌నాయక్, భిక్షపతి, నాగరాజు, వెంకన్న, రవిందర్, అంజయ్య, కుమార్ ఉన్నారు.

దేవరుప్పుల : ఉగాది పండుగను పురస్కరించుకొని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ కాసారపు ధర్మారెడ్డి, బీసీ,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గణేష్, సజ్జన్‌నాయక్, దేవస్థాన పాలకమండలి సభ్యులు ఇనుముల నాగరాజు, మహిళ నాయకురాలు బాగాల మాలతి, మండల నాయకులు రెడ్డిరాజుల రమేష్, వెంకన్న, తోటకూరి పాండుకృష్ణ, బోనగిరి యాకస్వామి,కాడబోయిన వెంకన్న, పులిగిళ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కడియం వెంటే మేము..

రఘునాథపల్లి: మండలంలోని అశ్వరావుపల్లిలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు సమావేశమై ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంట వెళ్లేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ గ్రామశాఖ మూకుమ్మడిగా కడియం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరేందుకు తీర్మానించారు. బీఆర్ఎస్ నుంచి ఒకరిద్దరు రాకున్నా అందరం కలిసి బుధవారం కడియం శ్రీహరి, వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో మాజీ సర్పంచ్ తూముకుంట్ల సురేందర్‌రెడ్డి, నామాల బుచ్చయ్య, సుల్తాన్ దేవేందర్‌రెడ్డి, నీల ఆగయ్య, రాంరెడ్డి, అంజనేయులు, కృష్ణ, వెంకటస్వామి, రాజయ్య, శ్రీనివాస్, రాములు, దైతల శ్రీనివాస్, అంజయ్య, రాజు, రమేష్, సంపత్, స్వామి, పరుశరాములు, భాస్కర్, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తి టౌన్: సోమేశ్వర ఆలయంలో పంచాంగ పఠనం చేస్తున్న అర్చకుడు నాగరాజు



పాలకుర్తి టౌన్: ఓంకారేశ్వర ఆలయంలో..



జనగామ: ఉగాది పచ్చడి తీసుకుంటున్న కుటుంబం



సోమేశ్వర ఆలయంలో ఉగాది పచ్చడితో భక్తులు



బచ్చన్నపేట: బీరప్పగుడిలో..

ఘనంగా ఉగాది వేడుకలు

జిల్లా వ్యాప్తంగా శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలను ప్రజలు మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. షడ్రుచులతో ఉగాది పచ్చడి తయారు చేసి వితరణ చేశారు. ఆలయాల్లో, గ్రామ కూడలిలో వేదపండితులు పంచాంగ పఠనం చేపట్టారు. రాశుల ప్రకారం పేర్లపై నూతన సంవత్సరంలో ఎలా ఉంటుందో అని గ్రామస్తులు అడిగి తెలుసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు. కాగా భక్తులు పలు ఆలయాలకు ఉగాది పచ్చడి, బోనాలను తీసుకెళ్లి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.

- సాక్షి నెట్‌వర్క్



ఉగాది సంబురాల్లో చిన్నారి



జనగామ రూరల్: శామీర్‌పేటలో..



జనగామ: పంచాంగశ్రవణంలో పాల్గొన్న భక్తులు



జనగామ: పాతబీటు బజారులో పంచాంగ పఠనం చేస్తున్న అర్చకులు



లింగాలఘణపురం: మండల కేంద్రంలో..



చిల్పూరు: పల్లగుట్ట బీరప్పగుడిలో..



జనగామ: పచ్చడి తీసుకుంటున్న కుటుంబం



రఘునాథపల్లి: ఇబ్రహీంపూర్ శివాలయంలో..



నర్మెట: పంచాంగ శ్రవణానికి హాజరైన ఎంపీపీ గోవర్ధన్‌నాయక్ తదితరులు



జఫర్‌గఢ్: ఉగాది పచ్చడి తీసుకెళ్తున్న గౌడ కులస్తులు



లింగాలఘణపురం: బీరప్పకు పచ్చడి సమర్పిస్తున్న కురుమలు



చిల్పూరు: ఉగాది పచ్చడి తీసుకెళ్తున్న గ్రామస్తులు



స్టేషన్‌ఘన్‌పూర్: తిరుమలనాథ స్వామి ఆలయంలో..



బచ్చన్నపేటలో..



కొడకండ్ల: లక్ష్మక్కపల్లిలో..



అలంకరణలో అయ్యప్పస్వామి



జనగామ: అయ్యప్పస్వామికి పూజలు చేస్తున్న భక్తులు



తరిగొప్పులలో..



దేవరుప్పుల: భ్రమరాంబమల్లికార్జునస్వామి ఆలయంలో..



జనగామ: పంచాంగ శ్రవనం చేస్తున్న అర్చకులు

గెలుపోటములు సమానంగా తీసుకోవాలి

రఘునాథపల్లి: క్రీడాకారులు గెలుపోటములు సమానంగా తీసుకొని ముందుకు సాగాలని జనగామ రూరల్ సీఐ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని మండలగూడెంలో నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీల ముగింపు కార్యక్రమంలో సీఐ పాల్గొని మాట్లాడారు. పట్టుదలతో లక్ష్యాన్ని సాధిస్తే విజయం మీ సొంతం అవుతుందన్నారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలపై అసక్తి చూపాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తూ తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు తీసుకరావాలని సూచించారు. క్రీడలతో సత్సంబంధాలు, మానసికోల్లాసం, శారీరకంగా ధృడంగా ఉంటారన్నారు. అనంతరం పోటీల్లో విజేతగా నిలిచిన మండల గూడెం జట్టుకు బహుమతిని అందజేశారు.



మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్

కార్యక్రమంలో ఎస్సై దూదిమెట్ల నరేష్, మాజీ సర్పంచ్ ఉత్తెపు ఉమారాణిసత్యనారాయణ, మండల కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి మారపాక రాజశేఖర్, బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్, డ్యాగల రాజశేఖర్, రాజ్‌కుమార్, చింతల బాలకృష్ణ పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం



కేక్ కట్ చేస్తున్న సందీప్

జఫర్‌గఢ్: మండలంలోని రఘునాథపల్లెలో మంగళవారం ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల అధ్యక్షుడు ఎడ్ల సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం సందీప్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై ఎన్ఎస్‌యూఐ అలుపెరుగని పోరాటాలు చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి, ఎడ్ల రాజు, గడ్డం రాజశేఖర్, ఎడ్ల వెంకటయ్య, ఐలయ్య, యాకయ్య, శంకర్, పాపిరెడ్డి, రాజిరెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉప్పలయ్య మృతి

దేవరుప్పుల: మండలంలోని కోలుకొండకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, టీపీసీసీ సభ్యుడు, మాజీ ఎంపీపీ, కోతి ఉప్పలయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. యువజన కాంగ్రెస్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం కోసం నాలుగు దశాబ్దాల పాటు అలుపెరగని రీతిలో అన్ని వర్గాలను మమేకం చేస్తూ కీలకంగా పనిచేసిన ఉప్పలయ్య మృతిపై పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశాయి. ఉప్పలయ్య మృతికి మాజీ ఎంపీ ఆనంద భాస్కర్, టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లాకావత్ లక్ష్మీనారాయణనాయక్, మాజీ జెడ్పీచైర్‌పర్సన్ ధన్వంతి, ఈబీసీ రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్‌బాపూజీ, యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, అగ్రగామి సంపాదకులు కన్న పరశురాములు తదితరులు సంతాపం తెలిపారు. ఉప్పలయ్య మృతి తీరని లోటని అన్నారు.



ఉప్పలయ్య (ఫైల్)

మైక్‌సెట్ అందజేత



స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక చెరువు కట్ట సమీపాన ఉన్న అభయాంజనేయస్వామి దేవాలయానికి ఘన్‌పూర్‌కు చెందిన గట్టు మనోహర్‌బాబు, గట్టు శ్రీనివాస్ సోదరులు వారి తండ్రి గట్టు దశరథంగౌడ్ జ్ఞాపకార్థం రూ.25వేల విలువైన మైక్‌సెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఉగాది పర్వదినం సందర్భంగా అభయాంజనేయస్వామి ఆలయం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేవాలయ భక్త మండలి వారికి మైక్‌సెట్‌ను అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సింగపురం దయాకర్, పూజారి కలకోట నరేష్, రైని, రుచిరా, హిమాన్షు, శ్రీహన్షు, హనుమాన్ భక్త మండలి అధ్యక్షులు గోనెల రాజేందర్, వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ సభ్యులు సదానందచారి, గోనెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో బోరు ఏర్పాటు



చిల్పూరు: మండలంలోని శ్రీపతిపల్లి గ్రామ సమీపంలోని పాటిమీద ఇటీవల నూతనంగా నిర్మించిన హనుమాన్ ఆలయంలో మంగళవారం రూ. లక్ష విలువతో దాత బోర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఫార్మర్ ప్రొడక్షన్ ఆర్గనైజేషన్ ఫౌండర్, దాత మాలోత్ రాజు దంపతులు మాట్లాడుతూ ఇటీవల ఆలయ ప్రహరీ నిర్మాణానికి రూ. 5 లక్షల వ్యయంతో పనులు ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో దాతలు మాలోత్ జ్ఞానేశ్వర్, పూజిత, రంగు రమేష్, పాలబోయిన నరేష్, ఉడుత వెంకటనారాయణ, మేస్త్రీ పిట్టల బాలకృష్ణ, గొంగిడి కృష్ణమూర్తి, గడ్డం సిద్ధయ్య, కావటి రాజు, బస్వరాజుల గణేష్,మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి కల్యాణ శుభలేఖ ఆవిష్కరణ

స్టేషన్‌ఘన్‌పూర్: ఈనెల 17న శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా నిర్వహించనున్న సీతారాముల కల్యాణ మహోత్సవానికి సంబంధించిన కల్యాణ శుభలేఖలను స్థానిక తిరుమలనాథ స్వామి దేవాలయంలో మంగళవారం సాయంత్రం ఆవిష్కరించారు. ముందుగా ఉగాది పర్వదినం సందర్భంగా తిరుమలనాథ స్వామికి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం శ్రీరామనవమికి సంబంధించిన శుభలేఖలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పూజారి రామానుజచార్యులు, భక్తులు బెలిదె వెంకన్న, గన్ను నర్సింహులు, గౌరిశెట్టి శ్రీనివాస్, పాలకుర్తి శ్రీను, గన్ను శ్రీను తదితరులు పాల్గొన్నారు.



శుభలేఖలను ఆవిష్కరిస్తున్న భక్తులు

ఇఫ్తార్ విందు

జఫర్‌గఢ్: పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని జమా మసీదు ఆవరణలో మాజీ డీసీసీబీ డైరెక్టర్ మంచాల ఎల్లయ్య ఆధ్వర్యంలో ముస్లిలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని అన్నారు. హిందూ, ముస్లింలు ఐకమత్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం



జనగామ రూరల్: అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి మద్దెల కార్తీక్ పుట్టిన రోజు సందర్భంగా శామీర్‌పేటలోని అతిథి ఆశ్రమంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మంతెన మణికుమార్, టీం సభ్యులు లఖాన్‌సింగ్, హరీష్, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరు కావాలి



బచ్చన్నపేట: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జనగామ పట్టణంలో నేడు (బుధవారం) నిర్వహించే సమావేశానికి బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తప్పకుండా హాజరు కావాలని ఆ పార్టీ మండల కోఆర్డినేటర్ ఎండీ ఫిరోజ్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సందర్భంగా జనగామలోని పసరమడ్ల స్టేజీ వద్ద ఉషోదయ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిలతో పాటు పలువురు హాజరవుతున్నారని తెలిపారు. ఉదయం 10 గంటలకు అన్ని గ్రామాల నాయకులు తప్పకుండా హాజరుకావాలని కోరారు.

సంక్షిప్త సమాచారం

చలివేంద్రం ప్రారంభం



చిల్పూరు: మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలోని బస్ స్టాప్ సమీపంలో పాలబోయిన రాజు–రజిత దంపతులు సొంత ఖర్చులతో మంగళవారం చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఎండల దృష్ట్యా ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకుచలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాగవి, చైతన్య పాల్గొన్నారు.

వెల్దిలో మాల కుల పెద్దల మార్పు

రఘునాథపల్లి: మండలంలోని వెల్ది గ్రామంలో మంగళవారం మాల కులస్తులు సమావేశమై కులపెద్దలను మార్చారు. ఏటా ఉగాది పర్వదినం పురస్కరించుకొని జరిగే ఆనవాయితీ ప్రకారం ఈ ఏడాది నూతన పెద్ద మనుషులుగా రాసమల్ల కొమురయ్య, సంకె సత్తయ్య, ఎడ్ల బాలనర్సులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎడ్ల సర్వేష్, రాసమల్ల రాజు, సంకె నర్సయ్య, వెంకటేష్, బుచ్చయ్య, యాదగిరి, మోహన్, కుమార్, దశరథ్, సురేష్, బాలరాజు, ఎల్లస్వామి, శ్రీనివాస్, ఐలయ్య, యాదగిరి, రవి, భాస్కర్, రాజు, శేఖర్, మల్లేష్, రామాంజనేయులు, కర్ణాకర్, మహేందర్, యాకస్వామి, అజయ్, కనకయ్య పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

పాలకుర్తి: దేశంలో ఆర్థికంగా వెనుకబడిన వారి అభివృద్ధి, సంక్షేమమే బీజేపీ ధ్యేయమని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ అన్నారు. పాలకుర్తిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి గెలిపించి నరేంద్ర మోదీని మరోసారి ప్రధానిని చేయాలని కోరారు.

పరామర్శ



స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చింతకుంట్ల నరేందర్‌రెడ్డి ఇటీవల గుండె సంబంధిత అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందారు. కాగా ఘన్‌పూర్‌లో ఆయన నివాసానికి స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య వెళ్లి మంగళవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీహరిని, కావ్యను నరేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఎంపీటీసీ గన్ను నర్సింహులు, నీల గట్టయ్య, పోగుల సారంగపాణి, బూర్ల శంకర్, తోట వెంకన్న, గుర్రం ఫాతికుమార్ తదితరులు ఉన్నారు.

పీఏసీఎస్ చైర్మన్‌కు..

పాలకుర్తి: ఎల్లరాయని తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్ గోనె మైసులు ఇటీవల వ్యవసాయ బావి వద్ద గాయపడి యశోధ ఆస్పత్రిలో చికిత్స పొందారు. కాగా, మంగళవారం మైసులును ఆయన నివాసంలో మండల నాయకులు పరామర్శించారు. ఎర్రబెల్లి రాఘవరావు, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, శాతపురం మాజీ సర్పంచ్ పసులాది వెంకటేశ్, ఏలూరి యాకన్న తదితరులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత

లింగాలఘణపురం: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల 2005–2006 పదో తరగతి పూర్వ విద్యార్థులు తమతో చదువున్న పూర్వవిద్యార్థి గట్టగల్ల సంగీత అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. కాగా, ఆర్థిక స్థితి సరిగాలేని ఆ కుటుంబానికి రూ.27,700 సాయం మిత్రులు అందజేశారు. చిన్నకూతురు మీనాక్షి పేరున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి పత్రాలను అందించారు. పూర్వవిద్యార్థులు గూటం నరేందర్, అల్వాల అరవింద్, పడిదె కిషన్, శనిగచర్ల మంజుల, వంగ సుధీర్, ఏదునూరి వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

